# 7

# గతం అందిస్తున్న ఒక హెచ్చరిక

## (3:7-4:16)

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక "ప్రోత్సాహకర వాక్యమును" అందిస్తుంది. ఈ ప్రోత్సాహములో ఒక భాగం ఏమంటే, మంచిని చేయుటకు ప్రయత్నించడం. ఈ పత్రికలోని రెండవ హెచ్చరిక అయిన 3:7–4:16 వాక్య భాగపు ఉద్దేశం ఇదే.[1] "యేసు మీద లక్ష్యముంచుట" అన్న పాఠములో మొదటి ఎనిమిది వచనములను మనం ధ్యానించాము (3:7–14). మన వాక్యభాగంలో మిగతా రెండు పాఠములను నేర్చుకోబోతున్నాము. ఈ పాఠములో మొత్తం వాక్య భాగమును చూడబోతున్నాము.

"గతం అందిస్తున్న ఒక హెచ్చరిక" అని దీనికి పేరు పెట్టాను. 3 మరియు 4 అధ్యాయములలో గ్రంథకర్త కీర్తన 95 నుండి వాక్యమును ఉదహరిస్తున్నాడు. ఆ కీర్తన ప్రారంభంలో, అరణ్య అనుభవములను ఉపయోగించి ఇశ్రాయేలీయులు నమ్మకస్థులైయుండాలని దావీదు వారిని ప్రోత్సహిస్తున్నాడు, దేవుడు ఇశ్రాయేలీయులను మహత్కార్యములతో ఐగుప్తునుండి వెలుపలికి రప్పించాడు. వారు ఎర్ర సముద్రమును దాటిన తరువాత, వాగ్దాన దేశమైన కనానుకు వెళ్ళుటకు వారు అరణ్యదారిని పడ్డారు. తమ విడుదలనుబట్టి వారు దేవుని స్తుతించుటకు బదులు, వారు సణుగుతూ, గొణిగారు.[2] వారి సమస్యకు ఉదాహరణ ఏమిటంటే, వారికి నీళ్ళు లేవు అనే సమస్యను గూర్చి సణిగారు (నిర్గమకాండము 17:2–7; చూడు కీర్తన 95:8). అన్నిటికంటే దురదృష్టకర సంఘటన ఏమిటంటే, పన్నెండు మంది వేగులవారు కనాను గురించిన సమాచారాన్ని ఇచ్చినప్పుడు వారు రాత్రంతా విలపించారు (సంఖ్యాకాండము 13:1–14:2). వారి అవిశ్వాసమును బట్టి వారు వాగ్దాన దేశములో ప్రవేశించకుండా అరణ్యములోనే నశిస్తారని దేవుడు ఆజ్ఞ చేశాడు (సంఖ్యాకాండము 14:22, 23, 29, 30; ద్వితీయోపదేశకాండము 1:34–38; చూడు కీర్తన 95:10, 11).

ఆనాడు దేవుని ప్రజలను హెచ్చరించుటకు చారిత్రాత్మక సంఘటనలు దావీదుకు ఉపయోగపడినట్లయితే, ఈనాటి ప్రజలకు కూడ అవి పాఠములే అని హెబ్రీ గ్రంథకర్త అంటున్నాడు.[3] మన పాఠములో, అరణ్యంలోని ఇశ్రాయేలీయులను మొదట చూసి, దానినుండి మనం అధ్యయనం గ్రహించుదము.

### పాపము

#### మనం ఆశీర్వదించబడుటకు అవకాశం ఉంది

ఇశ్రాయేలీయులకు ఒక "శుభవార్త"[4] ప్రకటించబడింది (హెబ్రీయులకు 4:2) – అబ్రాహామునకు వాగ్దానం చేయబడిన వాగ్దాన దేశంనకు వారు దారిలోనున్నారు. వారు అరణ్యములోనుండగానే వారు దేవుని చేత ఆశీర్వదించబడ్డారు[5]; ఆయన అద్భుతకార్యములను

నలభై సంవత్సరాలపాటు వారు ప్రచురం చేశారు (3:9బి). కనాను దేశములో వారు "విశ్రాంతి" తీసుకోవాలని యోచించారు (ఇది విశ్రాంతి స్థలం అని పిలువబడింది ద్వితీయోపదేశకాండము 12:9).

అలాగే, మనకు కూడా (శుభవార్త) ప్రకటించబడింది (హెబ్రీయులకు 4:2; రోమీయులకు 10:15, 16), మరియు మనం దేవుని చేత ఆశీర్వదించబడ్డాము. ఆయన కార్యమును మన జీవితంలో మనం చూశాము (రోమీయులకు 8:28), మరియు పరలోకంలో మనకు విశ్రాంతి వాగ్దానం చేయబడింది (చూడు హెబ్రీయులకు 4:1, 3–5, 9–11; ప్రకటన 14:13).[6]

**మనం ఎలా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడో మనం అలా ఉండాలి**

మనకు శుభవార్త ప్రకటించబడినా, మనం దేవుని ఆశీర్వాదములను పొందుకున్నా, మనకు విశ్రాంతి వాగ్దానం చేయబడినా, మనలను దేవుడు ఎలా ఉండాలని కోరుకుంటున్నాడో ఆ ప్రకారం మనం ఉండడం లేదు. దేవుని చేత ఆశీర్వదించబడిన తరువాత కూడాను ఇశ్రాయేలీయులు పాపం చేశారు (హెబ్రీయులకు 3:17). వారు దేవున్ని నమ్మలేదు ఆయన యందు నమ్మికయుంచలేదు (3:18, 19; 4:2). వారి హృదయములు కఠినం చేయబడ్డాయి (3:8, 10), మరియు వారు ఆయన మార్గమునుండి తొలగిపోయారు.

అలాగే, దేవుని చేత ఎంతగానో ఆశీర్వదింపబడినను, మీరు, నేను, ఇంకనూ పాపం చేయవచ్చు (3:13; చూడు 1 యోహాను 1:8, 10). ఆయనయందు నమ్మికయుంచడంలో మనం తప్పిపోతు ఉంటాము (హెబ్రీయులకు 3:12; 4:11). మన హృదయాలు కఠినం అవుతాయి, దేవుని నుండి మనం తొలగిపోగలం (3:12, 13; 4:11).

**పర్యవసానాలను గురించి మనం జాగ్రత్తపడాలి**

ఇటువంటప్పుడు, పర్యవసానం ఎలా ఉంటుంది? ఇశ్రాయేలీయులు తమ హృదయములను కఠినం చేసుకుని, దేవుని నుండి తొలగిపోయి, ఆయనకు కోపం తెప్పించారు (3:9, 10). వాగ్దాన విశ్రాంతిని వారు పొందలేకపోయారు (3:11, 17, 19); వారు వాగ్దానం చేయబడిన దేశములో ప్రవేశించలేకపోయారు.

అలాగే నీవు, నేను కూడా హృదయములను కఠినం చేసుకుని దేవునినుండి తొలగిపోయినప్పుడు మనం దేవుని ఆయాసపెడుతున్నాము. అది మన జీవితాలలో జరుగనిస్తే, మనం విశ్రాంతి కోసం పరలోకంలో ప్రవేశించలేము.

## పరిష్కారం

ఇదంతా నిజం కాబట్టి ఈ విషాదాన్ని ఎలా తప్పించుకోగలము? ఇశ్రాయేలీయులకు ఏమి అవసరం, మనకు ఏమి అవసరం?[7] మనం వీటిని చేయాలి:

1. వినాలి, నిజముగా దేవుని వాక్యాన్ని వినాలి. అప్పుడు దాన్ని ఎరిగి, తీర్పులో పడి పోకుండా జాగ్రత్తపడగలము (3:7, 10బి; 4:12).
2. పడిపోయే సాధ్యతను బట్టి జాగ్రత్తపడాలి (3:12; 4:1, 11; చూడు 1 కొరింథీయులకు 10:12).

3. మన హృదయములను సరిగానుండునట్లు చూసుకోవాలి (3:12).
4. ఒకరినొకరు ప్రోత్సహించుకుని, హెచ్చరించుకోవాలి (3:13).
5. మనకున్నది నేడే అని గుర్తించాలి (3:7, 13, 15; 4:7).
6. స్థిరముగా నుండుటకు ప్రయత్నించాలి (3:14).
7. మనం దేవున్ని మోసపర్చలేమని గుర్తెరగాలి (4:12, 13).
8. యేసునందు ఆధారపడాలి (4:14-16).

హెచ్చరిక గుర్తులను విస్మరించడం అవివేకం. హెబ్రీ గ్రంథకర్త ఇస్తున్న హెచ్చరికను మనం గుర్తెరుగుదము. గతంనుండి పాఠములు నేర్చుకొననివారు మరలా తప్పులు చేసి నాశనం అవుతారు. ఇశ్రాయేలీయులు అరణ్యములో చేసిన తప్పులను గుర్తెరిగి వాటినుండి పాఠములు నేర్చుకుని, వాటిని మరలా చేయకుండా జాగ్రత్తపడుదము.

---

**ఉపదేశకులకు సూచనలు**

పాత నిబంధన అవగాహన లేకుండగా, హెబ్రీ పత్రికను గ్రహించడం కొంతవరకు కష్టం. ఈ పాఠము కొరకు సిద్ధపడునప్పుడు, ఇశ్రాయేలీయుల అరణ్యయాత్ర మరియు కీర్తన 95:7బి-11 యొక్క పూర్తి అవగాహనను సంపాదించండి.

3:1-14 వాక్య భాగపు పాఠంలో చేయవలసిన పనుల వివరాలు కొన్ని ఇయ్యబడ్డాయి - కాబట్టి వాక్య భాగపు మొదటి భాగమైన దానిని ఆధారం చేసుకుని రెండవ భాగములో కూడా మీరు కొన్నిటిని స్వంతంగా చేయండి - ఇశ్రాయేలీయుల విషాదమునుండి తప్పించుకునేందుకు మన వాక్య భాగం ఆధారంగా చేయవలసిన కొన్ని పనుల వివరాలను తయారు చేయమని మీ విద్యార్థులను అడగండి.

---

సూచనలు

[1]"ప్రోత్సాహకర వాక్యం" అనే పాఠములో విషయ సూచికను గమనించండి. [2]ఈ పాఠమునకు నేపథ్యముగా ఇశ్రాయేలీయుల అరణ్యయాత్రలోని కొన్ని ప్రాముఖ్య సంఘటనలను గుర్తు తెచ్చుకోండి! [3]ఇశ్రాయేలీయుల అరణ్యయాత్ర ద్వారా క్రైస్తవులను హెచ్చరిస్తున్న మరో ఉదాహరణ 1 కొరింథీయులకు 10:1-13లో కనబడుతుంది. ఈ పాఠ సమయంలో ఆ వాక్యభాగములనూ చూడవచ్చు. [4]"శుభవార్త" అనే పదం "సువార్త" అనే గ్రీకు పద మూలమునుండి వచ్చింది. [5]ఆశీర్వాదములు: పరలోకపు మన్నా, శత్రువులనుండి కాపుదల, జయం. [6]ఆదివారం క్రైస్తవ సబ్బాతు దినం కాదు. క్రైస్తవుల సబ్బాతు పరలోకంలోనే దొరుకుతుంది. [7]"యేసు మీద లక్ష్యముంచుడి" అన్న పాఠములోని జాబితా వలెనే ఇది కూడ ఉంటుంది. "ఉపదేశకులకు సూచనలు" అన్న భాగం భిన్నంగా ఉండి, ఈ అధ్యయనమునకు ఉపయోగపడుతుంది.